సరదా జోకులు గానీ, హాస్యభరితమైన మాటలు గానీ వింటే మనకు విపరీతంగా నవ్వు వచ్చేస్తుంది. ఇలా పగలబడి నవ్వటాన్ని వర్ణించటానికి ఆంగ్లంలో ఒక వ్యక్తీకరణ ఉంది. అదేమిటో ఉదాహరణల సహాయంతో తెలుసుకుందాం!

crack up అంటే?

ఎం. సురేశన్

English language skills

Mallik: Your jokes make people around you crack up. They cannot control themselves (నీ జోకులు నీచుట్టూ ఉన్నవాళ్లను పగలబడి నవ్విస్తాయి. వాళ్లు తమను తాము ఆపుకోలేరు).

Janardan: By the way, did you go the doctor yesterday? What did he say? (అది సరే కానీ నిన్న నువ్వు డాక్టర్ దగ్గరికి వెళ్లావా? ఆయన ఏం చెప్పాడు?)

Mallik: I did. I explained my problem to him. He gave me a medicine. He told me that if I do not take the medicine continuously, Its effect would wear off after some time, he warned me (వెళ్లాను. నా సమస్యను ఆయనకు వివరించాను. నాకు ఆయన మందులిచ్చాడు. తరచూ మందు తీసుకోమన్నాడు. అయితే ఆయన హెచ్చరించాడు కూడా, దాని ప్రభావం కొంత కాలం తరువాత క్రమంగా తగ్గవచ్చని).

Janardan: How long did he advise you to take it? (ఆయన ఆ మందును ఎంత కాలం తీసుకోమని సలహా ఇచ్చాడు?)

Mallik: Till my ailment is cured (నా జబ్బు నయం అయ్యేంతవరకు).

Janardan: What did he say was the cause of your problem? (నీ సమస్యకు కారణమేమైనా చెప్పాడా?)

Mallik: He conducted a number of tests. With their help, he was able to zero in on the cause of the problem. He is very good at diagnosis (ఆయన చాలా పరీక్షలు నిర్వహించాడు. వాటి సాయంతో ఆయన సమస్యకు మూల కారణాన్ని కనుక్కున్నాడు. ఆయన రోగనిర్ధారణలో చాలా గొప్పవాడు).

Janardan: You are lucky in going to that doctor. I am sure you will soon be released of your trouble (ఆ డాక్టర్ దగ్గరికి వెళ్లడం నీ అదృష్టం. త్వరలోనే నీ సమస్య తీరిపోతుంది).

Now look at the following expressions from the above conversation:

1. Crack up = burst out into laughter / laugh uncontrollably (పగలబడి నవ్వడం)

Hanuman: Did you see the movie I went to yesterday? It is full of jokes (నిన్న నేను వెళ్లిన సినిమా నువ్వు చూశావా? అది పూర్తిగా హాస్యంతో నిండి ఉంది).

Lakshman: Yes I did. It made all the spectators crack up. They tickled every one uncontrollably (అవును. నేనూ చూశాను. అది ప్రేక్షకులందరినీ పగలబడి నవ్వించింది. ఆ జోకులు ప్రతివాళ్లనూ కట్టడి లేకుండా నవ్వించేసింది).

2. Wear off = Disappear after some time (కొంత కాలం తరువాత మాయమవడం/ ఫలితం కోల్పోవడం).

Venkatesh: Our boss's warnings are not at all effective. None cares about them (మన బాస్ హెచ్చరికలు అంత ఫలితాన్ని చూపేవి కావు. ఎవరూ వాటిని పట్టించుకోరు).

Sudheer: You are right. He is not at all serious about his warnings. That is the reason why their effect wears off (నువ్వు అనేది కరెక్టే. తన హెచ్చరికలను గురించి అంత గంభీరంగా ఉండడు. వాటి ప్రభావం లేకపోవడానికదీ కారణం).

3. Zero in on = Pin point something (దేన్నైనా కచ్చితంగా చూపించడం).

Jagannath: Have you studied the problem? What do you think? (నువ్వా సమస్యను పరిశీలించావా? ఏమనుకుంటున్నావు?)

Rathnasri: Yes, it took me three days to study the whole problem. But I am happy that I have been able to zero in on the cause of the problem. It is due to the officer's negligence (అవును, అది పరిశీలించడానికి మూడు రోజులు పట్టింది. అయితే నాకు సంతోషంగా ఉంది, ఆ సమస్యకు కారణమేంటో తెలుసుకున్నందుకు. మన అధికారి ఉపేక్ష వల్లే ఇదంతా).

చదువు

ఆరోగ్యం మనిషి జీవితంలో అత్యున్నత ప్రమాణం. నిత్యం ఆసుపత్రుల్లో లేదా చుట్టుపక్కల ఎన్నో ఆరోగ్య సంబంధ సమస్యలను మీరు చూస్తుంటారు. వాటి పరిష్కారానికి మీకేదైనా ఆలోచన వస్తే.. దాన్ని ఆచరణలోకి మార్చి.. మీతో స్టార్టప్‌లు పెట్టించి మిమ్మల్ని సరికొత్త పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేందుకు హైదరాబాద్‌లో ఒక సెంటర్ ఉంది. ఇది ప్రస్తుతం మూడో బ్యాచ్‌కి నోటిఫికేషన్‌తో యువ పట్టభద్రులకు ఆహ్వానం పలుకుతోంది.

ఆరోగ్య రంగ ఆవిష్కరణలకు ఆహ్వానం

CfHE

అప్పుడే పుట్టిన బిడ్డను కంటికి రెప్పలా కాపాడుకోవాలి. ఏ క్షణం వారికి ఎలాంటి ఆరోగ్య సమస్య వస్తుందో తెలియదు. మరి రోజంతా జాగ్రత్తగా ఉండటం వీలవుతుందా? చిన్న పరికరంతో అనుక్షణం అప్రమత్తత సాధ్యమే అని ఓ యువతి నిరూపించింది.

పక్షవాతం వచ్చి చచ్చుబడిపోయిన అవయవాలకు మళ్లీ కదలిక తెప్పించే ఆలోచనను ఆచరణలో పెట్టి ఒక చక్కటి ఉపకరణాన్ని సిద్ధం చేస్తున్నాడో యువకుడు.

ఈ ఇద్దరే కాదు ఇంకా ఎందరో యువ పట్టభద్రుల ఆలోచనలను ఆవిష్కరణలుగా మార్చి వారిని ఆంత్రప్రెన్యూర్‌లుగా మారుస్తోంది హైదరాబాద్‌లోని 'సెంటర్ ఫర్ హెల్త్‌కేర్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ (సీఎఫ్‌హెచ్‌ఈ). వీరికి ఆర్థిక చేయూతను ఫెలోషిప్‌తో మొదలుపెట్టి పరిశ్రమల ఏర్పాటు వరకు ప్రోత్సహిస్తోంది.

ఐఐటీ- బాంబే పూర్వ విద్యార్థులు రాజ్ మస్ర్తూవాలా, అవినాష్‌ల మదిలో నుంచి ఈ సెంటర్ ఆవిర్భవించింది. యువతకు వచ్చే ఎన్నో ఆలోచనలకు అవసరమైన ఆర్థిక మద్దతు లేక వృథా అవుతున్నాయని గుర్తించిన వీరు తగిన వేదిక సిద్ధం చేయాలని నిర్ణయించుకున్నారు. దేశవ్యాప్తంగా ఐఐటీలను, ఇతర ప్రసిద్ధ సంస్థలను పరిశీలించి చివరకు హైదరాబాద్ ఐఐటీని ఎంచుకొని సీఎఫ్‌హెచ్‌ఈని ఏర్పాటు చేశారు.

ఆవిష్కరించాలనే తపనే తొలి అర్హత

వైద్యరంగంలో కీలక ఆవిష్కరణలను ప్రోత్సహించాలనేది ప్రధాన లక్ష్యం. సమాజం కోసం, వైద్య రంగానికి తమ వంతుగా ఏదైనా చేయాలనే తపన, ఆంత్రప్రెన్యూర్‌గా మారాలనే ఆకాంక్ష ఈ కేంద్రంలో అడుగుపెట్టేందుకు కావాల్సిన ప్రధాన అర్హతలు. కొత్తగా డిగ్రీలను అందుకున్న వారితోపాటు అప్పటికే ఏదైనా స్టార్టప్ అనుభవం ఉన్నవారికి మరింత ప్రాధాన్యం ఉంటుంది. సమస్యను గుర్తించడం నుంచి దానికి పరిష్కారం చూపే అడుగుతారు. ఇందులో మూడు నుంచి అయిదు వరకు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్ నుంచి 25 ప్రశ్నల చొప్పున వస్తాయి. అభ్యర్థులు తమకు నచ్చిన 3 సెక్షన్లు ఎంచుకుని 75 ప్రశ్నలకు సమాధానాలు గుర్తిస్తే సరిపోతుంది. కొన్ని ఇంటిగ్రేటెడ్ కోర్సులు/ ఎంబీఏ/ ఎల్‌ఎల్‌బీ లేదా మరేదైనా ఇతర కోర్సుల్లో ప్రవేశానికి వంద మార్కులకు ఒకే పేపర్ ఉండవచ్చు. ఇంగ్లిష్ లాంగ్వేజ్, రీజనింగ్, డేటా ఇంటర్‌ప్రిటేషన్/ న్యూమరికల్ ఎబిలిటీ, జనరల్ అవేర్‌నెస్, అనలిటికల్ స్కిల్స్ నుంచి ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు. తప్పుగా గుర్తించిన ప్రతి జవాబుకు పావు మార్కు చొప్పున తగ్గిస్తారు.

డిగ్రీ విద్యార్థులకు...

డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈ కింది కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

ఎమ్మెస్సీ: మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, జాగ్రఫీ, జియో ఇన్‌ఫర్మేటిక్స్, జియాలజీ, అప్లైడ్ జియాలజీ, జీనోమిక్ సైన్స్, యానిమల్ సైన్స్, బయో కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ, మైక్రో బయాలజీ, ప్లాంట్ సైన్స్, న్యూట్రిషన్ బయాలజీ, బయో ఇన్‌ఫర్మేటిక్స్, కెమికల్ సైన్సెస్ (మెడిసినల్ కెమిస్ట్రీ), అప్లైడ్ కెమిస్ట్రీ, కంప్యూటేషనల్ కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, మెటీరియల్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, అట్మాస్ఫిరిక్ సైన్స్, ఎపిడమాలజీ అండ్ పబ్లిక్ హెల్త్, యోగా థెరపీ, డిజిటల్ సొసైటీ, సైకాలజీ, అప్లైడ్ సైకాలజీ మొదలైనవి.

ఎంఏ: ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, లింగ్విస్టిక్స్, హిందీ, హిస్టరీ, పెర్ఫామింగ్ ఆర్ట్స్, జాగ్రఫీ, సోషియాలజీ, సోషల్ వర్క్, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, హ్యూమన్ రైట్స్ అండ్ కాన్‌ఫ్లిక్ట్స్ మేనేజ్‌మెంట్, డెవలప్‌మెంట్ స్టడీస్, కంపారిటివ్ రెలిజియన్, నేషనల్ సెక్యూరిటీ స్టడీస్, డిజిటల్ సొసైటీ, కస్టమరీ లా అండ్ ట్రైబల్ గవర్నెన్స్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎకనామిక్స్, సైకాలజీ తదితరాలు.

ఎంఫార్మ్: ఫార్మాస్యూటికల్ సైన్సెస్

ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ బీఎడ్: కెమిస్ట్రీ, మ్యాథమేటిక్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్.

ఇంకా ఎంబీఏ, ఎంసీఏ, ఎంకాం, మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (ఎంపీహెచ్), ఎంఎల్ఐఎస్సీ, ఎంటెక్, ఎంపీఈడీ, బీఎడ్, ఎంఎడ్, ఎల్‌ఎల్‌ఎం, ఎంటీటీఎం, ఎంహెచ్ఎంసీటీ తదితర కోర్సుల్లో ప్రవేశం లభిస్తుంది.

పీజీ డిప్లొమా: కెమికల్ ల్యాబ్ టెక్నీషియన్, సైబర్ సెక్యూరిటీ, గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్

వీటితోపాటు ప్రతి సబ్జెక్టులోనూ ఎంఫిల్, పీహెచ్‌డీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

యూనివర్సిటీ, కోర్సులవారీ సీట్లు, సిలబస్ వివరాలు, మాదిరి ప్రశ్నపత్రాలు సీయూ సెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేదీ: మార్చి 26

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం.

పరీక్ష ఫీజు: జనరల్, ఓబీసీలకు రూ.800, ఎస్సీ, ఎస్టీలకు రూ.350. దివ్యాంగులు ఫీజు చెల్లించనవసరం లేదు.

పరీక్ష తేదీలు: ఏప్రిల్ 28, 29

ఫలితాలు: మే 25న ప్రకటిస్తారు.

వెబ్‌సైట్: https://cucetexam.in

ఉత్సాహంతో మొదలు

వైద్యరంగంలో కొత్త ఆవిష్కరణలు చేయాలనే ఉత్సాహం మొదటి క్వాలిఫికేషన్. మేనేజ్‌మెంట్ స్టడీస్, బీటెక్, బీడీఎస్, ఎంబీబీఎస్, బీడిజైన్ తదితరాల్లో ఏదో ఒక కోర్సు చేసి ఉండటం కనీస విద్యార్హత. మెడికల్ ఫీల్డ్‌లో ఏదైనా స్టార్టప్‌ను ప్రారంభించిన వారు లేదా ఎవరితో అయినా కలిసి పనిచేసిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఈ రంగంలో ఆవిష్కరణల కోసం పరిశ్రమించేందుకు పట్టుదల ఉన్నట్లు రుజువు చేసుకున్నా అవకాశం ఇస్తారు. ఏటా దరఖాస్తుల సంఖ్య పెరుగుతోందని సీఎఫ్‌హెచ్‌ఈ కో-హెడ్, బయోమెడికల్ ఇంజినీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ రేనూ జాన్ తెలిపారు. తాజా నోటిఫికేషన్ వచ్చింది. ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన చెప్పారు.

విభిన్న దశల్లో పరీక్షలు

ప్రాథమిక సమాచారంతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. స్టార్టప్ అనుభవం ఉంటే క్లుప్తంగా ఆ వివరాలను కూడా పొందుపరచాలి. దరఖాస్తుల స్వీకరణ పూర్తికాగానే తొలి దశలో వీడియో రౌండ్ ఉంటుంది. ఇందులో ఆన్‌లైన్‌లో అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తారు. ఈ రౌండ్‌లో ఎంపికైనవారిని రెండు రోజుల పాటు ఐఐటీ- హైదరాబాద్ ప్రాంగణంలో వివిధ దశల్లో పరీక్షిస్తారు. బృంద చర్చలు, మళ్లీ ముఖాముఖిలు ఉంటాయి. నిపుణులతో కూడిన కమిటీ తుది ఎంపికలు నిర్వహిస్తుంది.

నిపుణుల పర్యవేక్షణ

వడపోతల అనంతరం ఎంపికైన వారికి నెలకు రూ.50 వేలు ఫెలోషిప్ ఇస్తారు. హాస్టల్ సౌకర్యం కూడా ఉంది. ఏడాదిపాటు ఉండి గుర్తించిన సమస్యలకు తగిన పరిష్కారంగా ఆవిష్కరణలు చేయవచ్చు. అవసరమైతే మరో ఏడాది కూడా ఆర్థిక సాయం అందిస్తారు. తాము ఆవిష్కరించిన సాధనానికి అవసరమైన మార్కెటింగ్ మెలకువలు కూడా నేర్పిస్తారు. ఐఐటీలోని అన్ని ప్రయోగశాలలను వీరు 24 గంటలూ వినియోగించుకోవచ్చు. బయోమెడికల్ ఇంజినీరింగ్ విభాగంలోని నిపుణులు వీరికి సూచనలు, సలహాలు అందిస్తారు.

వైద్యరంగానికి అవసరమైన ఆవిష్కరణలే లక్ష్యంగా ఉన్న సీఎఫ్‌హెచ్‌ఈ హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రి, ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వంటి వాటితో కలిసి పనిచేస్తోంది. ఫెలోషిప్‌కి ఎంపికైన అభ్యర్థులు మొదటి మూడు నెలలు ఈ ఆసుపత్రుల్లోని వైద్యులు, ఇతర సిబ్బందితో కలిసి పని చేయాల్సి ఉంటుంది. శస్త్ర చికిత్సలు జరిగే తీరు, ఉపయోగిస్తున్న టెక్నాలజీ, ప్రధానంగా ఆపరేషన్ల సమయంలో జరుగుతున్న లోపాలను వీరు గుర్తిస్తారు. పరిశీలన సూక్ష్మస్థాయిలో జరుగుతుంది. ఈ విధంగా సేకరించిన సమాచారాన్ని విశ్లేషిస్తారు. సమస్యలకు పరిష్కారాన్ని ఆవిష్కరణల రూపంలో సూచిస్తారు. తక్కువ ఖర్చుతో ఎక్కువమందికి ఉపయోగపడే పరికరాలను రూపొందిస్తారు.

నవజాత శిశువుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు వైద్యుడికి తెలియజేసే పరికరాన్ని ఈ సెంటర్ విద్యార్థిని ప్రత్యూష పారెడ్డి ఆవిష్కరించారు. 'నిమోకేర్' అంకుర సంస్థను నెలకొల్పి ఈ పరికరాన్ని మార్కెట్లోకి తీసుకురానున్నారు. అలాగే బయోమెడికల్ ఇంజినీరింగ్‌లో ఎంటెక్ చేసిన హబీబ్ అలీ మరో ఉపకరణాన్ని తయారు చేశారు. పక్షవాతంతో చచ్చుబడిపోయిన చేతులకు మళ్లీ జీవం పోసే విధంగా వ్యాయామాలు చేసేందుకు ఉపయోగపడే సాధనం అది. దీనికి 'ఆర్మ్ ఏబుల్' అని పేరుపెట్టారు. 'బీ ఏబుల్' అనే స్టార్టప్‌తో మార్కెట్లోకి రానున్నారు.

ఇలాంటి ఆవిష్కరణలన్నింటికీ అన్ని దశల్లోనూ అవసరమైన ప్రోత్సాహాన్ని సీఎఫ్‌హెచ్‌ఈ అందిస్తుంది. మరిన్ని వివరాల కోసం 9000021386 నెంబర్‌లో సంప్రదించవచ్చు.

దరఖాస్తులకు చివరి తేదీ: 15 ఏప్రిల్, 2018

వెబ్‌సైట్: http://hc.iith.ac.in

e-mail: fhe@iith.ac.in

● **రాజేందర్ సురకంటి,** ఈనాడు, సంగారెడ్డి

కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో కోరుకున్న కోర్సు

ఇంటర్ తర్వాత మనకు ఇష్టమైన కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కోరుకున్న కోర్సు చదువుకునే అవకాశం ఉంది. ఒకే పరీక్షతో పదకొండు కేంద్ర సంస్థల్లోకి ప్రవేశించవచ్చు. బీఎస్సీ, బీటెక్, ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ, ఇంటిగ్రేటెడ్ ఎంటెక్, బీఫ, ఇంటిగ్రేటెడ్ ఎంఫ, బీఎడ్, ఇంటిగ్రేటెడ్ బీఎడ్, ఎంబీఫ, ఎంసీఫ, ఫార్మసీ, లా, ఆర్ట్స్, సైన్స్, హ్యుమానిటీస్ ఇలా వందకు పైగా కోర్సుల్లో అడ్మిషన్‌కు వీలు కల్పిస్తోంది సెంట్రల్ యూనివర్సిటీస్ కామన్ ఎంట్రన్స్ టెస్టు (సీయూ సెట్).

సాధారణంగా నచ్చిన కోర్సులో చేరడానికి పలు సంస్థలకు దరఖాస్తు చేసుకోవాలి. చాలా పరీక్షలూ రాయాలి. దీనికి ఎక్కువ సమయంతోపాటు డబ్బు కూడా వెచ్చించాలి. కానీ ఇటీవలి కాలంలో ఏర్పడిన కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఒకే పరీక్షతో అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయి. అదే సీయూ సెట్. దీని ద్వారా 11 సంస్థల్లో నచ్చిన కోర్సులో చేరిపోవచ్చు. ఆర్ట్స్, సైన్స్, కామర్స్, మేనేజ్‌మెంట్, టీచింగ్, ఇంజినీరింగ్, లా, డిజైన్, ఎంఫిల్, పీహెచ్‌డీ...ఇలా ప్రతి విభాగంలోనూ ఈ విశ్వవిద్యాలయాలు కోర్సులు అందిస్తున్నాయి. ఇంటర్, డిగ్రీ, పీజీ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈ పరీక్ష గొప్ప అవకాశం. సెంట్రల్ యూనివర్సిటీల్లో బోధన, ల్యాబ్, లైబ్రరీలు, వసతులు మెరుగ్గా ఉంటాయి. ఫీజు కూడా భరించగలిగే స్థాయిలోనే ఉంటుంది. కాబట్టి డిగ్రీ, పీజీ కోర్సుల్లో చేరాలనుకున్నవాళ్లు సీయూ సెట్ ప్రయత్నించవచ్చు. ఈ ఏడాది పరీక్షలకు రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ సమన్వయకర్తగా వ్యవహరిస్తోంది.

■ వందకు పైగా కోర్సుల్లోకి ప్రవేశం

■ సీయూ సెట్ ప్రకటన విడుదల

ప్రవేశం కల్పించే కేంద్రీయ విశ్వవిద్యాలయాలు: హరియాణ, జమ్మూ, జార్ఖండ్, కర్ణాటక, కశ్మీర్, కేరళ, పంజాబ్, రాజస్థాన్, సౌత్ బిహార్, తమిళనాడులతోపాటు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్- బెంగళూరు.

ప్రశ్నపత్రం ఇలా...

అభ్యర్థి ఏ కోర్సుకి, ఏ విభాగానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రశ్నపత్రం ఆబ్జెక్టివ్ తరహాలోనే ఉంటుంది. పార్ట్-ఎలో లాంగ్వేజ్, జనరల్ అవేర్‌నెస్, మ్యాథమేటికల్ ఆప్టిట్యూడ్, అనలిటికల్ స్కిల్స్ విభాగాల నుంచి 25 ప్రశ్నలు వస్తాయి. పార్ట్-బీలో సంబంధిత అంశం (సబ్జెక్టు) నుంచి 75 ప్రశ్నలు

ఇంటర్ విద్యార్థులకు అందుబాటులో ఉన్న కోర్సులు

ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ (కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ), బీటెక్ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, సివిల్, ప్రింటింగ్ అండ్ ప్యాకేజింగ్ టెక్నాలజీ) హరియాణ సెంట్రల్ యూనివర్సిటీ అందిస్తోంది. ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ బీఎడ్ కోర్సును తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ బీఎడ్, ఇంటిగ్రేటెడ్ బీఏ బీఎడ్ కోర్సులను సౌత్ బిహార్ సెంట్రల్ యూనివర్సిటీ అందిస్తున్నాయి.

ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ: ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, జువాలజీ, లైఫ్ సైన్సెస్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, బోటనీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, సైకాలజీ, జాగ్రఫీ, జియాలజీ, ఎకనామిక్స్

ఇంటిగ్రేటెడ్ ఎంఏ: ఇంగ్లిష్, ఎకనామిక్స్,

ఇంటిగ్రేటెడ్ బీఏ ఎల్‌ఎల్‌బీ **బీఎస్సీ:** టెక్స్టైల్స్, **బీఏ:** ఇంటర్నేషనల్ రిలేషన్స్.

బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్ స్టడీస్: బయోమెడికల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, రిటైల్ అండ్ లాజిస్టిక్ మేనేజ్‌మెంట్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

వైజాగ్ పోర్టులో మేనేజర్లు

పోస్టు-ఖాళీలు (ఒప్పంద ప్రాతిపదిక): చీఫ్ మేనేజర్-3, సీనియర్ మేనేజర్-4, మేనేజర్-3.

అర్హత: ఇంజినీరింగ్ డిగ్రీ, పీజీ డిప్లొమా, పీజీతో పాటు సంబంధిత రంగంలో పని అనుభవం. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్. **చివరితేది:** 16.03.2018.

వెబ్‌సైట్: www.vizagport.com

వాక్ - ఇన్స్

కేంద్రీయ విద్యాలయంలో టీచర్లు

పోస్టులు (ఒప్పంద ప్రాతిపదిక): పీఆర్‌టీ, టీజీటీ, పీజీటీ, కంప్యూటర్/ ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, యోగా/ స్కిల్ టీచర్. **అర్హతలు:** ఇంటర్, డిగ్రీ, పీజీ, డీఈడీ, బీఈడీ, సీటెట్ ఉత్తీర్ణత.

ఇంటర్వ్యూ తేది: 27.02.2018.

వేదిక: కేంద్రీయ విద్యాలయం, ఎస్వీపీ ఎన్‌పీఏ, శివరాంపల్లి, హైదరాబాద్.

వెబ్‌సైట్: www.kvsvpnpaap.org

సీఆర్‌ఐడీఏ, హైదరాబాద్

పోస్టు-ఖాళీలు (తాత్కాలిక ప్రాతిపదిక): యంగ్ ప్రొఫెషనల్- 27, ఆఫీస్ అసిస్టెంట్- 1.

అర్హతలు: డిప్లొమా, బీఎస్సీ, బీవీఎస్సీ, బీటెక్, ఎంఎస్సీ, ఎంటెక్‌తో పాటు పని అనుభవం ఉండాలి. **ఇంటర్వ్యూ తేదీలు:** మార్చి 12, 13, 14. **వేదిక:** సీఆర్‌ఐడీఏ, సంతోష్‌నగర్, హైదరాబాద్. **వెబ్‌సైట్:** www.crida.in

ఐఐఆర్‌ఆర్‌లో రిసెర్చ్ ఫెలో

పోస్టు-ఖాళీలు (తాత్కాలిక ప్రాతిపదిక): ఎస్ఆర్ఎఫ్, జేఆర్ఎఫ్, యంగ్ ప్రొఫెషనల్, ఫీల్డ్/ ల్యాబ్ అసిస్టెంట్ తదితరాలు- 22.

అర్హతలు: పదోతరగతి, డిగ్రీ, పీజీ, నెట్ ఉత్తీర్ణత. **ఇంటర్వ్యూ తేదీలు:** మార్చి 12 నుంచి 17, 21 **వేదిక:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రిసెర్చ్, రాజేంద్రనగర్, హైదరాబాద్.

వెబ్‌సైట్: www.icarniirr.org

ఎస్సీపీ జాతీయ పోలీసు అకాడమీ

పోస్టు (దినసరి వేతనం ప్రాతిపదిక): డ్రైవర్.

అర్హత: తెలుగు/హిందీ భాషలు మాట్లాడగలిగి, డ్రైవింగ్ లైసెన్స్‌తో మూడేళ్ల పని అనుభవం ఉండాలి.

ఇంటర్వ్యూ తేది: 06.03.2018.

వేదిక: ఎస్వీఎన్‌పీఏ, ఎంటీ గ్యారేజ్, శివరాంపల్లి, హైదరాబాద్. **వెబ్‌సైట్:** www.svpnpa.gov.in

ప్రవేశాలు

ఎన్‌పీఆర్‌ఎంలో పీజీ డిప్లొమా

కోర్సు: దూరవిద్యలో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్- టెక్నాలజీ మేజేజ్‌మెంట్ ఇన్ అగ్రికల్చర్.

అర్హత: డిగ్రీతోపాటు పని అనుభవం లేదా పీజీ ఉత్తీర్ణత. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్.

చివరితేది: 28.02.2018.

వెబ్‌సైట్: https://naarm.org.in/

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.